RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్
సంపుటి : 3, సంచిక : 74

గురువారం
ఫిబ్రవరి 6, 2025

పేజీలు : 4
వెల : రూ.3-00

www.vedhanews.in

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యల పరిష్కారమే మా
ఎజెండా..ఇంత కాలం మేము ప్రచురించిన
కథనాలే అందుకు ఉదాహరణ..
నిజమైన, నిఖార్సైన జర్నలిజానికి వేదికగా
నిలుస్తున్న 'వేద న్యూస్' తెలుగు దినపత్రికలో
నిజాలు రాసి నిఖార్సైన జర్నలిస్టుగా
రాణించాలనుకునే
వారికి ఇదే మా ఆహ్వానం..

9701923260,
9701920379



ఎండిపోయిన మొక్క జొన్న చేను...



ఎండిన మొక్క జొన్న పంటను పరిశీలిస్తున్న ఎస్సై జక్కుల పరమేశ్వర్

## ఎవరికి చెప్పుకుంటారో

# చెప్పుకోండి..!

- భాస్కర ఎరువుల డిపోలో నకిలీ గడ్డి మందులు విక్రయించినట్లు రైతుల ఆరోపణ
- డిపో ముందు రైతులు ఆందోళన
- విచారణ చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన పోలీసులు

**వేద న్యూస్, శాయంపేట :**

శాయంపేట మండల కేంద్రంలోని భాస్కర ఎరువుల డిపోలో నకిలీ గడ్డి మందులు విక్రయించినట్లు ఆరోపిస్తూ బుధవారం ఫర్టిలైజర్ షాప్ ఎదుట రైతులు ఆందోళనకు దిగారు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం..

శాయంపేట మండల కేంద్రానికి చెందిన రైతులు చిట్టిరెడ్డి మహేందర్ రెడ్డి, నత్తి మహేందర్, దైనంపల్లి కుమార్. భాస్కర ఎరువుల డిపోలో "హరీస్" గడ్డి మందు నివారణకై మందు కొనుగోలు చేసినట్లు తెలిపారు. పిచికారి చేసిన తర్వాత గడ్డి నియంత్రణ కాకుండా, మక్కజొన్న పంట తీవ్ర నష్టం వాటిల్లినట్టు రైతులు ఆవేదన చెందారు. మరుసటి రోజు షాప్ యజమానిని అడిగితే పోషకాల లోపం వల్ల అలా జరిగిందని, మళ్లీ వేరే మందు పిచికారి చేయాలని చెప్పారని, అలా చేసిన కూడా పంట చేను పెరగకుండా, మొక్కజొన్న పంట పూర్తిగా నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఎరువుల డిపో యజమానిని అడిగితే, మాకు సంబంధం లేదు..?ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో పో..?



భాస్కర ఎరువుల డిపో ముందు ఆందోళ చేస్తున్నా రైతులు

నన్ను ఎవరు ఏమి చేయలేరు. నేను ఇలాంటి మందులే విక్రయిస్తానని, అనరాని మాటలతో రైతులతో దుర్భషాలాడారని ఆరోపించారు. గతంలో కూడా నకిలీ పత్తి గింజలు అమ్మా డని, అడుగుతే వర్షాలు ఎక్కువగా పడటం వల్ల, మొలకెత్తలేదని పొంతనలేని సమాధానం చెప్పి తప్పించుకున్నారని పురుగుల మందులలో కూడా నకిలివి ఎక్కువ విక్రయిస్తున్నట్లు రైతులు మండి పడ్డారు. భాస్కర ఎరువుల డిపో లైసెన్స్ రద్దుచేసి, తమకు నష్టపరిహారం చెల్లించి, తమకు న్యాయం చేయాలని షాపు ముందు బైఠాయించగా, సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఏఎస్ఐ కుమారస్వామి ఘటన స్థలానికి చేరుకొని న్యాయం జరిగేలా చేస్తామని తెలపడంతో రైతులు ఆందోళన ఆపేశారు.

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భాస్కర ఎరువుల డిపోపై చట్టపరమైన చర్యలు తీసుకొని, షాపు లైసెన్సులు రద్దు చేయాలని ఈ సందర్భంగా రైతులు డిమాండ్ చేశారు.

### రైతుల మొక్కజొన్న పంటను పరిశీలించిన ఎస్సై జక్కుల పరమేష్

శాయంపేట మండల కేంద్రానికి చెందిన ముగ్గురు రైతులు చిట్టిరెడ్డి మహేందర్ రెడ్డి, నత్తి మహేందర్, దైనంపల్లి కుమార్‌తో కలిసి నష్టపోయిన మొక్కజొన్న పంట చేనుని ఎస్సై జక్కుల పరమేష్ పరిశీలించారు. వ్యవసాయ అధికారులతో మాట్లాడి, షాపు యజమానితో, మందుల ఏజెన్సీతో మాట్లాడి తగిన న్యాయం చేస్తానని ఎస్సై పరమేష్ రైతులకి హామీ ఇచ్చారు.



## మత్తు పదార్థాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ పోస్టర్ ఆవిష్కరించిన తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ హరీష్**

**వేద న్యూస్, హైదరాబాద్ :**

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్(టీఎస్ జేయు) ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం త్వరలో చేపట్టబోతున్న 2కే రన్ కార్యక్రమ ప్రచార పోస్టర్‌ను బుధవారం తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ హరీష్ సెక్రటేరియట్‌లోని తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమాన్ని చేపట్టిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల సామాజిక బాధ్యతగా సమాజంలోని రుగ్మతలను దూరం చేసేందుకు ప్రయత్నించడం అభినంద నీయమన్నారు. జర్నలిస్టులు జర్నలిస్టు సంఘాలు ఇందు కోసం కృషి చేయా లని కోరారు. ఈ 2కే రన్ లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఎన్‌యుజె(ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర నాయకులు లింగబత్తిని కృష్ణ, ముత్యం ముఖేష్ గౌడ్, వెల్తూరి అశోక్ పాల్గొన్నారు.

## మాస్టర్ డిటెక్టర్ 'అలీ'

- నిందితులను పట్టుకోవడంలో పోలీసులకు సలహాలు, సూచనలు
- కేసుల ఛేదనలో కీలక పాత్ర పోషిస్తున్న మట్టెవాడ పోలీస్ కానిస్టేబుల్
- 'శభాష్ అలీ' అంటూ క్రైమ్ వింగ్ పీసీకి ఆఫీసర్ల ప్రశంసలు

**వేద న్యూస్, వరంగల్ క్రైమ్ :**

నేరం ఎంతపెద్దదైనా సరే.. అది రాష్ట్రాలు దాటి జరుగుతున్నా.. వారి వెనక ఎంత పెద్ద ముఠా ఉన్నా సరే.. ఆయన సీన్‌లోకి ఎంటరైతే చాలు.. ఆ కేసులో నిందితులు కటకటాల్లోకి వెళ్లాల్సిందే. కాకలు తీరిన ముద్దాయిలు అయిన ఊచలు లెక్కబెట్టాల్సిందే. ఆయన సలహాలు, సూచనలు ఇచ్చారంటే నిందితులు పట్టుబడినట్టేనని భావించాల్సిందే. పలు కేసులను ఛేదించేందుకు అంతర్రాష్ట్ర పోలీసులు ఆయన హెల్ప్ కోసం రెగ్యులర్‌గా సంప్రదిస్తున్నారు. ఇంతకీ ఆయనెవరంటే.. మట్టెవాడ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ మీర్ మహ్మద్ అలీ. ఖాకీ గౌరవాన్ని రాష్ట్రస్థాయిలోనే కాదు పరిధి దాటి పెంపొందిస్తున్న ఆయనకు అధికారుల నుంచి ప్రశంసల జల్లు కురుస్తోంది. ఇతర రాష్ట్రాల్లో చోరీలకు పాల్పడుతున్న ముఠాల సమాచారం అందజేస్తూ నిందితులను పట్టుకోవడానికి సహకరిస్తున్న క్రైమ్ వింగ్ కానిస్టేబుల్ మీర్ మహ్మద్ అలీకి తిరువనంతపురం ,కొచ్చి, వికారాబాద్ జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ప్రశంస పత్రాలు పంపించారు. వీటిని కమిషనరేట్ లో వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా బుధవారం అలీకి అందిజేశారు. నగరంలోని మట్టెవాడ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న మీర్ మహ్మద్ అలీ జాతీయ స్థాయి క్రైమ్ విభాగానికి అనుబంధంగా ఉన్న వాట్సాప్ గ్రూప్లో సభ్యుడిగా కొనసాగుతున్నారు. ఈ గ్రూప్లో ఉన్న అంతర్ రాష్ట్ర పోలీసులతో సంబంధాలు కొనసాగిస్తూ నేరం ఎక్కడా జరిగిన వెంటనే స్పందిస్తూ నేర పరిశోధనకు అవసరమైన సలహాలు అందించేవారు. తిరువనంతపురం, వికారాబాద్ జరిగిన దొంగతనాల్లో నిందితులను గుర్తించి సంబంధించిన పోలీస్ అధికారులకు అలీ సమాచారం ఇవ్వడంతో పోలీసులు నిందితులను పట్టుకొని పెద్ద మొత్తంలో చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది. అలీ సమాచారం ఆధారంగా పోలీసులు నిందితులను పట్టుకుని రిమాండ్ కు తరలించారు.దీనితో తిరువనంతపురం పోలీస్ కమిషనర్ కిరణ్ నారాయణ్, కొచ్చి పోలీస్ కమిషనర్ సుదర్శన్ తో పాటు వికారాబాద్ ఎస్పీ నారాయణ రెడ్డి వరంగల్ క్రైమ్ వింగ్ కానిస్టేబుల్ అలీని అభినందిస్తూ ప్రశంస పత్రాలు పంపించారు. కాగా, అలీని మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ గోపి వరంగల్ పోలీస్ కమిషనర్, ఇతర అధికారులు అభినందించారు.





## లక్షల డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శన వాయిదా

**వేద న్యూస్, హన్మకొండ :**

ఎస్సీల వర్గీకరణ అమలు చేయకుండా జాప్యం చేస్తున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఈనెల 7న హైదరాబాదులో జరగవలసిన లక్షల డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఎంఎస్పీ జాతీయ నేత మంద కుమార్ మాదిగ తెలిపారు. బుధవారం హరిత హోటల్లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎంఎస్పి జాతీయ నేత మంద కుమార్ మాదిగ హాజరై మాట్లాడారు. ఎస్సీల జనాభాలో అధిక భాగంలో ఉన్న మాదిగలకు కేటాయించిన రిజర్వేషన్ శాతాన్ని పెంచి 11 శాతం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం మాలలకు లాభం అయ్యేలా వర్గీకరణ చేసిందని దాన్ని వెంటనే సవరించి రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఎస్సీల ఏబిసి గ్రూపుల రిజర్వేషన్ శాతాన్ని ఏ కేటగిరికి ఒక శాతం మాదిగ ఉపకులాలకు 11 శాతం సి.కేటగిరిలో ఉన్న మాల ఉపకులాలకు మూడు శాతం ఇవ్వాలని లేని పక్షంలో త్వరలో మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వంలో మరో పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. మంద కృష్ణ మాదిగ తలపెట్టిన లక్షల డప్పులు వేల గొంతుల మాదిగల మహా ప్రదర్శనకు సంఘీభావం తెలిపిన సమస్త సమాజానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 7 న జరగవలసిన లక్షల డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శన తాత్కాలికంగా వాయిదా వేసినట్లు మరియు త్వరలో మా రిజర్వేషన్ శాతాన్ని 11 కు పెంచే విధంగా ప్రభుత్వం పైన ఒత్తిడి తేవడం కోసం త్వరలో లక్షల డప్పులు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన తేదీని మందకృష్ణ మాదిగ ప్రకటిస్తారని తెలిపారు.

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనం అందించకుంటే కఠిన చర్యలు తప్పవు

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వేద న్యూస్, వరంగల్ జిల్లా :**

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. వరంగల్ జిల్లా గీసుగొండ మండలం వంచనగిరిలోని ప్రభుత్వ మోడల్ స్కూల్‌ను బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతిగృహాన్ని తనిఖీ చేసి వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ వారికి అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యతతో రుచికరంగా లేదని, ఉడకని గ్రుడ్లు అందిస్తున్నారని 300 విద్యార్థులుండగా భోజనం బాగలేనందున 70 మంది విద్యార్థులు ఇంటి నుండి భోజనం తీసుకొస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు.

ఈ సందర్భంగా డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. బియ్యంలో పురుగులను గుర్తించి ప్రిన్సిపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారం రోజుల్లో లోపాలను సరిచేయకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవడంతో పాటు కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు.



వేద న్యూస్



# ప్రభాకర్ ఎలా దొరికాడంటే..



హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్‌కు కోర్టు రిమాండ్ విధించడంతో పోలీసులు జైలుకు తరలించారు. ఈ కేసు విచారణలో పోలీసులకు విస్తుపోయే అంశాలు తెలిశాయి. ప్రభాకర్ ఛాతీపై ఉన్న టాటూ ఆధారంగా కీలక విషయాలు ఛేదించారు. ఇంజినీరింగ్ కాలేజీలే టార్గెట్‌గా ప్రభాకర్ చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. సుమారు రూ. రెండున్నర కోట్ల వరకూ కాజేయగా.. రూ.3 కోట్లు చోరీ చేసేందుకు టార్గెట్ పెట్టుకున్నట్లు చెప్పారు. 9 పేర్లు మార్చుకుని కొట్టేసిన డబ్బుతో విలాసవంతమైన జీవితం గడుపుతున్న ప్రభాకర్.. దాదాపు 100 మంది అమ్మాయిలను ట్రాప్ చేసేందుకు ప్రయత్నించినట్లు గుర్తించారు. చోరీల విషయంలో ఎవరైనా తనకు అడ్డొస్తే కాల్పులు జరిపేందుకు హైదరాబాద్ శివారులో షూటింగ్ ప్రాక్టీస్ చేసినట్లు విచారణలో తేలింది. తన టార్గెట్స్ అన్నింటినీ సినిమా లెవల్లో బోర్డుపై స్క్రిప్ట్ రాసుకుని మరీ ప్లాన్ అమలు చేసినట్లు పోలీసులు తేల్చారు. చిత్తూరు జిల్లా ఇరికిపెంటకు చెందిన ప్రభాకర్ 8వ తరగతిలోనే చదువు ఆపేసి దొంగతనాలు మొదలు పెట్టాడు. తొలుత రూ.3 వేల దొంగతనంతో మొదలైన అతని క్రైమ్ హిస్టరీ నేడు రూ.కోట్లకు పడగలెత్తింది. విలాసవంతమైన గేటెడ్ కమ్యూనిటీల్లో ఉండటం, అమ్మాయిలతో డేటింగ్, స్నేహితుల పేర్లతో రిజిస్టర్ చేయించి హై-ఎండ్ కార్లను వాడినట్లు విచారణలో తేలింది. నార్సింగిలోని అతని ఫ్లాట్‌లో రూ.50,000 విలువైన మద్యం, జిమ్ సెటప్, ఖరీదైన గాడ్జెట్లను పోలీసులు గుర్తించారు. 2022 మార్చిలో విశాఖ జైలు నుంచి పరారైన అతనిపై ఏపీ, తెలంగాణ సహా తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో మొత్తం 80కి పైగా కేసులున్నాయి. కేవలం 11 చోరీల్లోనే రూ.2.5కోట్లు కొట్టేశాడు. మూడేళ్లుగా పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్న నిందితుడు ప్రభాకర్‌ను 2 రోజుల క్రితం ప్రిజం పబ్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 4 తుపాకీలు, 450 బులెట్లు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌లోని మొయినాబాద్, నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చోరీలకి సంబంధించి విచారణ చేపట్టిన అధికారులు.. ఘటనాస్థలిలో లభించిన వేలిముద్రలు, సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలించారు. ఈ కేసులో అనుమానితుడు 2023 నుంచి పరారీలో ఉన్న ఓ కరడుగట్టిన నేరస్థుడు బత్తుల ప్రభాకర్‌గా నిర్ధారించి అతని కదలికలపై నిఘా ఉంచారు. ప్రభాకర్ గచ్చిబౌలిలోని ప్రిజం పబ్‌కు వస్తాడని తెలుసుకుని ఐటీ కారిడార్‌లోని పబ్‌ల సిబ్బంది, బౌన్సర్లకు నిందితుడి ఫొటోలిచ్చి ఆచూకీ తెలిస్తే సమాచారమివ్వాలని సూచించారు. నిందితుడు పబ్‌కు వచ్చాడని తెలుసుకుని అక్కడికి వెళ్లి పట్టుకునేందుకు యత్నించగా పోలీసులపైనే కాల్పులకు తెగబడ్డాడు. రెండు రౌండ్ల కాల్పులు జరపగా.. సీసీఎస్ కానిస్టేబుల్ వెంకట్ రెడ్డితో పాటు ఓ బౌన్సర్‌కు గాయాలయ్యాయి. అయినప్పటికీ పోలీసులు ప్రభాకర్‌ను చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుడు చోరీ చేసే ముందు రెక్కీ నిర్వహిస్తాడని.. పోలీసులకు చిక్కకుండా ఎలా తప్పించుకోవాలో యూట్యూబ్ వీడియోలు చూస్తాడని పోలీసుల విచారణలో వెల్లడైంది.

# తగ్గుతున్న అగ్రవర్ణాల జనాభా

## గిరిజనుల కంటే ముస్లింలు ఎక్కువ



హైదరాబాద్ : అగ్రవర్ణాలు అంటే.. తెలంగాణలో వెలమ, రెడ్లు, బ్రాహ్మణులు, క్షత్రియులు, తదితర కులాలను భావిస్తారు. తెలంగాణలో వెలమ, రెడ్డి, బ్రాహ్మణ సామాజికవర్గం వారే అగ్రవర్ణాలుగా పనిగణింపబడుతున్నారు. ఒకప్పుడు తెలంగాణలో వీరిదే పెత్తనం. దొర, పటేల్ పేర్లతో బీసీలు, దళితులతో పిలిపించుకున్నారు. భూములు వారి చేతుల్లోనే ఉండేవి. అయితే తర్వాత జరిగిన పరిణామాలు, భూపరిధి చట్టం, చదువు అందరికీ అందుబాటులోకి రావడంతో మిగతా సామాజికవర్గాలు కూడా ఎదుగుతున్నాయి. రిజర్వేషన్ల ఫలితంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. అయితే దశాబ్దాలుగా కుల గణన చేపట్టకపోవడంతో రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటి నుంచి ఉన్న రిజర్వేషన్లే 75 ఏళ్లుగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మళ్లీ కుల గణన చేసి వాటి ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేయాలన్న డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. ఈ క్రమంలో ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందే తాము అధికారంలోకి వస్తే కుల గణన చేస్తామని హామీ ఇచ్చింది. ఈమేరకు 2024లో కుల గణన చేపట్టింది. దానికి సబంధించిన నివేదికను ప్రభుత్వం ఆదివారం(ఫిబ్రవరి 2న) విడుదల చేసింది. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. ఈ సర్వేలో ఆసక్తికర విషయాలు వెలుగు చూశాయి.కుల గణన నివేదిక ప్రకారం రాష్ట్ర జనాభాలో బీసీలు 46.25 శాతం ఉన్నారు. అంటే 1.24 కోట్ల మంది బీసీలు ఉన్నారు. ఆ తర్వాత అగ్రవర్ణాలు అంటే ఓసీలు 18 శాతం ఉన్నారు. అయితే వీరిలో ఓసీ ముస్లింలు 2.5 శాతం ఉన్నారు. వీరిని తీసేస్తే హిందూ అగ్రవర్ణాలు 15.79 శాతం మాత్రమే. ఇదే సమయంలో ఎస్సీలు 17.43 శాతం ఉన్నారు. అంటే 61,84,319 మంది ఉన్నారు. ఎస్టీలు 37,05,929 మంది ఉన్నారు. మొత్తం జనాభాలో ఎస్టీ జనాభా శాతం 10.45 గా ఉంది.ఇక తెలంగాణలో ముస్లిం జనాభా భారీగా ఉంది. 44,57,012 మంది ఓసీలు ఉన్నారు. మొత్తం జనాభాలో 12.56 శాతంగా ఉంది. అంటే గిరిజన జనాభాకన్నా ముస్లిం జనాభా పెరిగింది. ఇక బీసీ ముస్లింలను విడిగా లెక్కించారు. వారి సంఖ్య 35,76,588 గా తేలింది. మొత్త జనాభాలో 10.08 శాతంగా ఉన్నారు. మొత్తంగా 96,9 శాతం జనాభాను సర్వే చేశామని, 3,54,77,554 మంది వ్యక్తుల వివరాలు తీసుకున్నామని ప్రభుత్వం ప్రకటించింది. లక్ష ఇళ్లకు తాళాలు వేసి ఉన్నాయని తెలిపారు. మరో 1.68 లక్షల మంది తమ వివరాలు ఇవ్వడానికి నిరాకరించారని తెలిపింది.రాష్ట్రంలో ప్రజలకు సామాజిక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అందించడం వలన, బడుగు బలహీన వర్గాల జనాభా పెరిగింది. అగ్రవర్ణ కుటుంబాలు పెద్దగా పట్టు కట్టిన ప్రాంతాల కంటే, వార్షిక ఆదాయం ఎక్కువగా ఉండే, పట్టణాల వైపు వెళ్లడం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో వారి జనాభా తగ్గింది. ఈ విధంగా, అగ్రవర్ణ జనాభా తగ్గడం వారి సంఖ్యలో తగ్గుదల మాత్రమే కాకుండా, సమాజంలో సామాజిక, ఆర్థిక మార్పుల సంకేతాలుగా భావించవచ్చు.

52 నుంచి 46 శాతానికి తగ్గారా..

తెలంగాణలో ఏ లెక్కన చూసినా 50-52 శాతం బీసీలు ఉన్నట్లు తెలుస్తోందని... కానీ ప్రభుత్వం 46.25 శాతంగా ఉన్నట్లు తేల్చడం బాధాకరమన్నారు. సకల జనుల సర్వేకు, ఇప్పటి సర్వేకు 21 లక్షల బీసీ జనాభా తేడా కనిపిస్తోందన్నారు. కేవలం ఓసీల జనాభా పెరిగి ఃఅ, ాఅ, ా జనాభా తగ్గుతుందా? అని ప్రశ్నించారు.కులగణన సర్వేలో బీసీల జనాభా తగ్గడంపై బీసీ మేధావుల ఫోరం సైతం పలు ప్రశ్నలు లేవనెత్తింది. 2014 సమగ్ర సర్వేలో బీసీల జనాభా 1.85 కోట్లు అంటే 51 శాతం ఉంటే.. ఇప్పుడు 1.64 కోట్లు అంటే 46.25 శాతం మాత్రమే ఉందని ఫోరం నేతలు అన్నారు. ఃఅ, ాఅ, ా, ముస్లింల జనాభా 25.98 లక్షలు తగ్గిందని అదే సమయంలో ఓసీల జనాభా 15.89 లక్షలు పెరిగిందన్నారు. ఇది ఎలా సాధ్యమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇచిూ ప్రయోజనాలను కాపాడేందుకు ఇలా చేశారని ఆరోపిస్తున్నారు.సర్కార్ ప్రకటించిన కులగణన లెక్కలు తప్పుల తడక అని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆరోపించారు. గత ప్రభుత్వ హయంలో చేసిన సర్వేలో 52 శాతం బీసులు ఉంటే.. ఇప్పుడు 46 శాతానికి ఎలా తగ్గారని ప్రశ్నించారు. బీసీ జనాభా తగ్గి ఓసీల జనాభా ఎలా పెరిగిందో చెప్పాలన్నారు. బీసీ సామాజిక వర్గ ప్రజల పొట్ట కొట్టడానికే తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని మండిపడ్డారు. ఇచిూ రిజర్వేషన్లు కాపాడేందుకు బీసీలకు అన్యాయం చేస్తున్నారని.. ఈ లెక్కలను మళ్లీ రివ్యూ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కేసీఆర్‌పై కేడర్‌లో తగ్గుతున్న విశ్వాసం?



హైదరాబాద్ : మాటల మాంత్రికుడు కేసీఆర్ మళ్లీ యాక్టివ్ అవుతానంటున్నారు. పబ్లిక్ మీటింగ్ పెట్టి మరీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానంటున్నారు. మనం కొడితే మామూలుగా ఉండదని సినీ డైలాగులు చెప్పి ఫాంహౌస్‌కి వచ్చిన కేడర్తో తెగ చప్పట్లు కొట్టించుకుంటున్నారు. అయితే ఎన్నికల్లో ఓటమి తర్వాత మాజీ ముఖ్యమంత్రి ప్రజాక్షేత్రంలో కనిపించడం మానేశారు. అప్పుడప్పుడు ఆయన మాట్లాడిన వీడియోలను పార్టీ నేతలు విడుదల చేయడమే గాని.. బడ్జెట్ సమావేశాల రోజున తప్ప కేసీఆర్ బయటకొచ్చింది లేదు. అట్లాంటిదిప్పుడు నెలాఖరులో బహిరంగ సభ అంటున్నారు. ఆయన ఫాంహౌస్ స్టేట్‌మెంట్‌పై గులాబీ శ్రేణుల్లోనే నమ్మకం కనిపించడం లేదంట. ఈ సారైనా సార్ మాట నిలబెట్టుకుంటారా అని పార్టీ కేడర్ తెగ చర్చించుకుంటుందంట.మన కొడితే దెబ్బ ఎంతగట్టిగా ఉంటుందో అధికార పార్టీకి చూపిద్దాం..ఇదీ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదేపదే ఇచ్చే స్టేట్‌మెంట్. ఎన్నికల్లో ఓటమి తరువాత ఆయన పెద్దగా బయటకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించిన దాఖలాలు లేవు. బడ్జెట్ సమావేశం రోజున మినహాయించి కనీసం అసెంబ్లీకి కూడా రాకపోవటంతో గత ఏడాది కాలంగా బీఆర్ఎస్ నేతలు సైతం కేసీఆర్ తీరుపట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ప్రజల్లో తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నప్పటికీ.. కేసీఆర్ మాత్రం ఫాంహౌస్‌కే పరిమితమవుతున్నారు.పార్టీ శ్రేణులు ఫాంహౌస్‌కి వెళ్లి కలిసినప్పుడు మాత్రం ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడం.. ఇక వస్తున్నా కాసుకోండి అంటూ హెచ్చరించడం.. ఆయన మాట్లాడే వీడియోను సదరు నేతలు సోషల్ మీడియాలో విడుదల చేయడం.. ఏడాదికాలంగా పరిపాటై పోయింది. కేసీఆర్ మాత్రం బయటకు వచ్చింది లేదు. తాజాగా.. మరోసారి కేసీఆర్ ఫాంహౌస్ నుంచి డైలాగ్ వీడియో రిలీజ్ అయింది. ఫిబ్రవరి చివరిలో పెద్ద సభ పెడదాం.. కాంగ్రెస్ పాలనను గమనిస్తున్నా.. నేను దెబ్బ కొడితే గట్టిగానే కొడతా అంటూ బీఆర్ఎస్ శ్రేణుల్లో కేసీఆర్ ఉత్సాహం నింపే ప్రయత్నం చేశారు. ఈ నెలాఖరులో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తామని సెలవిచ్చారుకేసీఆర్ వ్యాఖ్యలతో బీఆర్ఎస్ నేతలు సంతోషపడుతున్నప్పటికీ.. అదే సమయంలో వారిలో అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయంట. ఏడాది కాలంగా ఇలాంటి విమర్శలే చేస్తూ ప్రజాక్షేత్రానికి దూరమైన కేసీఆర్ ఈ సారైనా ఆయన చెప్పిన విధంగా ఫిబ్రవరి చివరిలో బయటకు వచ్చి బహిరంగ సభలో ప్రసంగిస్తారా అన్న అనుమానం వేధిస్తుందంట. సొంత పార్టీ వారే ఆయనపై అంత అనుమాన పడుతుంటే.. మరోవైపు అధికారపక్షం నుంచి కేసీఆర్ వ్యాఖ్యలపై గట్టి రిటార్ట్‌లే పడుతున్నాయి.కొడితే తాను మామూలుగా కొట్టనన్న కేసీఆర్ వ్యాఖ్యలకు రేవంత్ కౌంటర్ ఇచ్చారు. గట్టిగా కొట్టడం సంగతి అటుంచితే.. ముందు సరిగ్గా నిలబడటం నేర్చుకోమని సీఎం రేవంత్ సలహా ఇచ్చారు. ట్విట్టర్లో లైకులు ఎక్కువగా వచ్చాయని కేసీఆర్ చెప్పుకుంటున్నారని, దీన్ని బట్టి ఆయన మానసిక స్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు సీఎం రేవంత్ రెడ్డి.అదలా ఉంటే కేసీఆర్ తాజా వ్యాఖ్యలను బీఆర్ఎస్ శ్రేణులే విశ్వసించడం లేదంట. ఇదిగో వస్తున్నా.. అదిగో వస్తున్నా అంటూ గత ఏడాది కాలంగా ఫామ్ హౌస్‌లో నుంచి ప్రకటనలు గుప్పించి కేడర్‌లో ఉత్సాహాన్ని నింపడానికి ఆయన చేస్తున్న ప్రయత్నాలు.. అంతిమంగా పార్టీ క్యాడర్ ను ఇబ్బందుల్లోకి నెట్టడానికి తప్ప మరెందుకూ పనికిరావడం లేదని పార్టీ శ్రేణులు బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నాయి. మరోవైపు.. కేటీఆర్, హరీశ్ రావులు నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీ నేతలకు అండగా ఉన్నామని భరోసా ఇస్తున్నారు. అయినా వారి మాటలను పట్టించుకోని కొందరు నేతలు ఆ పార్టీని వీడుతున్నారు. ఇలా బీఆర్ఎస్ పార్టీని వీడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.కేసీఆర్ వైఖరితో రాష్ట్రంలో బీఆర్ఎస్ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుంది.అధికారం కోల్పోతే ఇక ప్రజలతో, పార్టీతో పనిలేదా అని గులాబీ శ్రేణులే చిర్రుబుర్రులాడుతున్నాయి. కనీసం అసెంబ్లీకి కూడా హాజరుకాకపోతుండటంతో ఇక కేసీఆర్ పనిఅయిపోయింది.. రాజకీయాల్లో యాక్టివ్ కావటం కష్టమేనన్న అభిప్రాయానికి ఆ పార్టీ నేతలు వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఫిబ్రవరి చివరి వారంలో భారీ బహిరంగ సభ పెడతామని ప్రకటించారు. దానికైనా కేసీఆర్ కట్టుబడి ఉంటారా లేదా అని బీఆర్ఎస్ శ్రేణులు చర్చించుకుంటున్నాయి.

## అశ్వాపురంలో అక్రమ మద్యం దందాను

# 'భద్రంగా' చూసుకుంటా

### మమ్మల్ని అడిగేది ఎవ్వరు... లైసెన్సు గిరిజనుల పేరు మీద

**సొమ్ములు దోచుకునేది గిరిజనేతరులు - మద్యంలో కల్తీ కూడా జరుగుతుందని అనుమానాలు**

**మా బెల్ట్ షాపులు మా ఇష్టం అంటున్న అశ్వాపురం మద్యం సిండికేట్ మాఫియా**



భద్రాద్రి కొత్తగూడెం : అశ్వాపురం మండలంలో మద్యం సిండికేట్ నాది మద్యం సిండికేట్ ఆఫీసును బెల్ట్ షాపులను అంతా" భద్రం " గా చూసుకుంటా అంటున్న వ్యక్తి. అశ్వాపురం మండలంలో ప్రభుత్వ అనుమతులు పొందిన మద్యం షాపులకు సమయంతో పనిలేదు, అంతా వారి ఇష్టం? గత పది రోజుల నుంచి అశ్వాపురం మండలంలో బెల్ట్ షాపులపై జరుగుతున్న కార్యక్రమాలపై అధికారులు ఎందుకు స్పందించడం లేదు? అందుకు కారణం ఏమిటి? దళిత సంఘాల నాయకులు టెంట్లు వేసిన, రిలే నిరాహార దీక్షలు చేసిన సంబంధిత ఎక్సైజ్ అధికారులు ఎందుకు స్పందించడం లేదు దళిత సంఘాలు అంటే చిన్న చూపా? లేదంటే బెల్ట్ షాపులకు పరోక్షంగా మద్దతు తెలుపుతున్నారా అనే అనుమానాలు ప్రజలకు కలుగుతున్నాయి. వివరాల్లోకి వెళ్ళితే..... అశ్వాపురం మండల కేంద్రంలో ప్రధాన రహదారి పక్కన ప్రభుత్వ ఆసుపత్రి ముందు దేవాలయం పక్కన ఒక ఇంటిని సిండికేట్ ఆఫీస్ గా చేసుకోని బల్క్ లో బెల్ట్ షాపులకు సమయం సందర్భం లేకుండా విచ్చలవిడిగా మద్యం సరఫరా చేస్తున్నారు. మద్యం షాపు యజమానులు బెల్టు షాపుల నిర్వాహకులతో చేతులు కలిపి వారికి సహకరిస్తున్నారు. ఒక్కో సీసాపై అదనంగా 20 రూపాయల చొప్పున తీసుకుని కావాల్సినవన్నీ అందిస్తున్నారు. బెల్టు షాపులవారు వాటిని గ్రామాలకు తీసుకెళ్లి.. ఆ రేటుపై అదనంగా మరో 30 నుంచి 40 రూపాయలు వసూలు చేసి మందుబాబులకు అమ్ముతున్నారు. మద్యం దుకాణాల్లో 16 రూపాయలు ఉండే బీరు సీసా.. బెల్టు షాపుల్లో 25 రూపాయలకు విక్రయిస్తున్నారు. డిమాండ్‌ను బట్టి ఈ రేట ఇంకా పెరుగుతుంది. ఈ మద్యం దందా పై తక్షణమే ఎక్సై అధికారులు స్పందించి కట్టడి చేయాలని పలు సంఘాల డిమాండ్ చేస్తున్నాయి.

**గ్రామాల్లో ఎనీ టైం మద్యం**

పట్టణ ప్రాంతాల్లో రాత్రి సమయంలో మద్యం దొరకదు కానీ మండల కేంద్రంలో గ్రామీణ ప్రాంతాల్లో ఏ మధ్య రాత్రి అయినా బెల్ట్ షాపు తలుపు తడితే చాలు ఏటీఎం లాగా కావలసిన మద్యం ప్రత్యక్షమం అవుతుంది. ధర ఎంతైనా పర్వాలేదు అన్నట్లు మద్యం ప్రియుల వ్యవహారం ఉంది ఏది ఏమైనా గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వాహకంతో ప్రధానంగా యువత పెడదారిలో ప్రయాణిస్తోంది. ఎంతో విలువైన తమ భవిష్యత్తును అభాసుపాలు చేసుకుంటున్నారు. గ్రామాల్లో మధ్య రాత్రి మద్యం అమ్మకాలు చేయడం వలన యువత మత్తులో ఏం చేస్తుందో కూడా అర్థం కాని పరిస్థితి నెలకొంది.

**పచ్చని సంసారాల్లో మద్యం చిచ్చు...**

విచ్చలవిడిగా గ్రామాల్లో దొరుకుతున్న మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చి పెడుతోంది. ఊరూరా బెల్ట్ షాపుల పుట్టగొడుగుల వెలుస్తున్నాయి. దీంతో పొద్దంతా పనిచేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వేచిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహిస్తుండటంతో యువత పెడదారి పడుతోంది. ఎక్సైజ్ అధికారులు మాముళ్ల మత్తులో జోగుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆటోలలో లక్షలు విలువ చేసే మద్యం స్టాక్ తీసుకొని వచ్చే సెలవ దినాల్లో ఎలాంటి భక్తి భయం లేకుండా మద్యం విక్రయాలను సాగిస్తున్నారు. ఇదంతా సాగుతున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరెట్టినట్లు వ్యవహరించడం పట్ల మండల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# వ్యవసాయ రంగాన్ని విస్మరించిన కేంద్ర ప్రభుత్వం బడ్జెట్

## - తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము

జమ్మికుంట : తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము. మంగళవారం రోజున ఇల్లంతకుంట మండల కేంద్రంలో చెల్పూరి రాము. మాట్లాడుతూ. శనివారం రోజున కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన 50,65,345 మొత్తం కేంద్ర బడ్జెట్, రైతంగాన్నీ పేద ప్రజలను వంచన చేసి బడా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా ఉందని పేద ప్రజలకు ఆసరాగాలేని బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు, 2025-2026 బడ్జెట్ తమ రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప దేశ సమ్మిళిత అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్టు లేదని అన్నారు, రైతాంగం ఆదాయాన్ని రెట్టింపు చేసే హామీలో భాగంగా నిధుల కేటాయింపులు లేవని కిసాన్ సమాన్ నిధి ఊసే లేదని, ఎరువులు విత్తనాల సబ్సిడీ గాలికి వదిలేసిందని పంటల బీమా పథకానికి కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ఆధారంగా కనీస గిట్టుబాటు ధరల చట్టం ఈ పార్లమెంటులో చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. నూతన జాతీయ మార్కెటింగ్ విధానం రద్దు చేయాలని విద్యుత్తు సవరణ చట్టం ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లేవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని అన్నారు. ఎన్నికలు ఉన్నా రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష సరికాదన్నారు. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనసులోయి అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్,దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్టు బడ్జెట్ ప్రవేశపెట్టడం బాధాకరం అన్నారు. 10 సంవత్సరాల నుండి ఇదే ధోరణినీ ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం అని అన్నారు. 2024 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్,2025 ఢిల్లీ బీహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారని,2026 యూపీ బడ్జెట్,2027 గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారని ప్రశ్నిస్తున్నామని అన్నారు. బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా తెలంగాణ ప్రాంతం ప్రయోజనాలకు విలువ లేదా అని అన్నారు. ఇది కేంద్ర బడ్జెట్ లా లేదని కేవలం మూడు నాలుగు రాష్ట్రాల బడ్జెట్ ఇలా ఉందన్నారు తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏమి సాధించినట్టు అని విమర్శిస్తున్నామని అన్నారు. తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరూపించింది అని అన్నారు. కేంద్ర జిడిపికి 5.1 శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోసపోయిందని అన్నారు. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం దారుణమని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం బిజెపి చేసింది ఏమీ లేదు అని కేంద్ర బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో బిజెపి ఎంపీలు విఫలమయ్యారని అన్నారు. కేంద్రానికి మద్దతు పలికిన జనతాదళ్ (యు) బీహార్ లో వివిధ అభివృద్ధి పనులకు రూ.26 వేల కోట్ల సాయం, 2,400 మెగావాట్ల పవర్ ప్లాంట్, గాయాలు పారిశ్రామిక కారిడార్, నూతన విమానాశ్రయాలు, మెడికల్ కాలేజీలకు సాయం తదితరాలు పొందిందని అన్నారు. ఎన్నికలు దగ్గర ఉన్నాయని ఇప్పటి బడ్జెట్ లో బీహార్ కు మరిన్ని వరాల జల్లు కురిపించారు. బీహార్ లో మఖాన బోర్డు ఏర్పాటు, మిథిలాంచల్ లో వెస్టర్న్ కోసి కెనాల్, ఐఐటి పాట్నా విస్తరణ, బీహార్ లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు అన్నారు. 8 సీట్లు ఇచ్చి బిజెపిని గెలిపిస్తే తెలంగాణ ప్రజలకు మొండి చేయి ఇచ్చారని ఎనిమిది మంది బిజెపి ఎంపీలు రాష్ట్రానికి ప్రత్యేకంగా ఎనిమిది రూపాయలు కూడా అధికంగా సాధించిన దాఖలాలు లేవన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ బిజెపి ఎంపీ ల వైఫల్యం చెందిన విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనించాలన్నారు..

# సింగరేణి వారసులు అరిగొస పెడుతున్నా రెవంత్ రెడ్డి సర్కార్

ఖని : మారుపేర్లు, విజిలేన్స్ ఎంక్వరి పేర సింగరేణి కార్మికుల వారసులను ఉద్యోగాలు కల్పించకుండా రెవంత్ రెడ్డి సర్కార్ సింగరేణి యాజమాన్యం అరిగొస పెడుతుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి కారుణ్య నియామకాల్లో డిపెండెంట్ ఉద్యోగ బాధితులకు మారుపేర్లు విజిలెన్స్ పెండింగ్ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ గోలెట్ నుండి కొత్తగూడెం కు పాదయాత్రకు గోదావరిఖని మున్సిపల్ చౌరస్త వద్ద మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సింగరేణి ప్రారంభం లో సంస్థలో పనిచేయాడాని భయపడేవారని ... ఎవ్వరు కుడా అనాడు గనిలో పనికి వేళ్లినా వారు తిరిగి ప్రాణాలతో బయటకు వస్తరన్నా ఆశలేకుండా ఉండేదన్నారు. సింగరేణి యాజమాన్యం 30 సంవత్సరాల క్రితం నిరాక్షరాస్యులుగా ఉన్న వారిని మారుపేర్లతో సింగరేణి యాజమాన్యం విధులోకి తీసుకున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ టిడిపి హాయంలో కాలరాసీనా సింగరేణి వారసత్వ ఉద్యోగాలను తిరిగి పునరుద్దరించి కారుణ్య నియమకా పెరుతో కార్మికుల వారసుల ఉద్యోగాలు కల్పించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. తొలి సిఎం కేసీఆర్ సింగరేణి సంస్థలో పని చేస్తున్న కార్మికుల సంబంధించిన మారుపేర్ల విషయంలో సింగరేణి సంస్థ ఈ సమస్యను పరిష్కారం చేయాలని సర్క్యులర్ జారి చేసిందని చెప్పారు. గత ఎన్నికల ప్రచారం నేటి ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి కోల్ ప్రాంతంలోని 15 మంది ఎమ్మెల్యే లను గెలిపిస్తే సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామని వారసులకు మారుపేర్లు విజిలెన్స్ ఎంక్వేరీలు లేకుండా 10 రోజుల్లో పరిష్కారం చేస్తామని మాట ఇచ్చి సంవత్సర కాలం గడుసున్న ఈ సమస్య పరిష్కారం చేయాలేదన్నారు. రెవంత్ రెడ్డి మాటాలు నమ్మి కాంగ్రెస్ పార్టీ ని ఎమ్మెల్యేలను గెలిస్తే కారుణ్య నియామాకాల బాధితులు అనేక ఇబ్బందులు పడుతున్నరన్నారు. వారసత్వం ఉద్యోగరాక శ్రీధర్ చనిపోతే ఈ ప్రభుత్వం ఈ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లు మాట్లాడాటంలేదన్నారు. సమస్య పరిష్కారం కోసం గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం సర్క్యులర్ ఇచ్చిన అనేక రకాల కొర్రిలు పెడుతూ కార్మికుల వారసులను కాంగ్రెస్ సింగరేణి యాజమాన్యం అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు.

# సంజయ్ వైపే మొగ్గు..



కరీంనగర్ : తెలంగాణలో బీజేపీకి పూర్తి సారథి ఎంపికకు కసరత్తు జరుగుతోంది. 2023 ఎన్నికలకు ముందు బీజేపీ బండి సంజయ్ పదవీకాలం పూర్తి కావడంతో ఆయనను తప్పించి తాత్కాలిక అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని నియమించింది. ఆయన సారథ్యంలోనే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ పోటీ చేసింది. అయితే ఆశించిన ఫలితాలు రాలేదు. 2020 నుంచి 2023 వరకు అధ్యక్షుడిగా ఉన్న సంజయ్ నేతృత్వంలో పార్టీ గణనీయంగా పుంజుకుంది. పట్టణాలకే పరిమితమైన బీజేపీని సంజయ్ తన పాదయాత్రల ద్వారా గ్రామస్థాయికి తీసుకెళ్లారు. ఉద్యమాలతో ఊపు తెచ్చారు. 2023 ఎన్నికల్లో సంజయ్ సారథ్యంలోనే బీజేపీ పోటీ చేస్తుందని అధిష్టానం మొదట ప్రకటించింది. అయితే కొంత మంది నేతల ఒత్తిడికి తలొగ్గిన అధిష్టానం పదవీ కాలం ముగిసిన మూడు నెలల తర్వాత సంజయ్‌ను తప్పించింది. ఆయన స్థానంలో కిషన్‌రెడ్డిని తాత్కాలిక అధ్యక్షుడిగా నియమించింది. ఆ తర్వాత అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు రావడంతో అధ్యక్షుడి ఎన్నిక వాయిదా పడింది. ఇప్పుడు అన్ని ఎన్నికలు పూర్తి కావడంతో నూతన అధ్యక్షుడి నియామకంపై అధిష్టానం కసరత్తు చేస్తోంది. కొత్త కమల దళపతి ఎవరు అన్న సస్పెన్స్ పార్టీలో కొనసాగుతోంది. 2029లో తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా బీజేపీ ఉంది. ఆమేకు కొత్త అధ్యక్షుడి నియామకం కూడా ఉంటుందన్న చర్చ జరుగుతోంది. ఇప్పుడు నియమించే అధ్యక్షుడు 2029 ఎన్నికల వరకు ఉంటారని తాత్కాలిక అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో పార్టీనీ అగ్రెసివ్‌గా జనాల్లోకి తీసుకెళ్లేనాయకుడి కోసం అధిష్టానం చూస్తోంది. తమ భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేసే నేత కావాలని హైకమాండ్ కోరుకుంటోంది. ఇక బీజేపీ కొత్త అధ్యక్షుడిగా మరోమారు కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్‌ను ఎంపిక చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన అయితేనే పార్టీని అగ్రెసివ్‌గా ప్రజల్లోకి తీసుకెళ్తారని, పార్టీ భావజాలాన్ని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లారని అంచనా వేస్తోంది. సంజయ్ అధ్యక్షుడు అయ్యాక పార్టీకి మంచి క్రేజ్ వచ్చింది. దీంతో తెలంగాణలో ఇప్పుడు బండి సంజయ్‌కి ముందు.. సంజయ్ తర్వాత అన్న చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో బీజేపీ హైకమాండ్ మరోసారి సంజయ్‌కే తెలంగాణ బీజేపీ పగ్గాలు అప్పగించాలన్న ఆలోచనలో ఉంది. కిషన్‌రెడ్డిని అధ్యక్షుడిగా నియమించిన తర్వాత తెలంగాణలో బీజేపీ మళ్లీ డీలా పడింది. ఈ నేపథ్యంలో గతంలో బీఆర్‌ఎస్‌కు బీజేపీనే ప్రత్యామ్నాయం అన్న స్థాయికి పార్టీని తీసుకెళ్లిన సంజయ్‌ని మరోసారి అధ్యక్షుడిగా నియమిస్తే.. కాంగ్రెస్ ప్రత్యామ్నాయంగా పార్టీకి ఊపు తెస్తాడన్న ఆలోచనలో ఉంది. తనదైన దూకుడుతో క్యాడర్‌లోనూ ఉత్సాహం వస్తుందని కమలం పెద్దలు భావిస్తున్నారు. ఇక సంజయ్‌కు బీసీల్లో మంచి గుర్తింపు ఉంది. తెలంగాణలో బీసీల్లో ఎక్కువ జానాభా ఉండే మున్నూరు కాపు సామాజికివర్గానికి చెందిన నేత సంజయ్. ఇప్పుడు తెలంగాణలో బీసీలు ఎక్కువగా ఉన్నారు. తాజా గణన ప్రకారం 46.65 శాతం బీసీలు ఉన్నారు. ఈ పరిస్థితిలో బీజేపీ పగ్గాలు బీసీకే ఇవ్వడం సరైనదని కమలనాథులు ఆలోచనలో ఉన్నారు. ప్రస్తుత అధ్యక్షుడు కేంద్ర రాజకీయాలకే పరిమితం అవుతున్నారు. ఈ నేపథ్యంలో సంజయ్‌కే చాన్స్ ఎక్కువగా ఉందన్న చర్చ జరుగుతోంది.

## నార్సింగి పోలీసులకు లావణ్య పిర్యాదు

రంగారెడ్డి : నార్సింగి పోలీస్ స్టేషన్ కి మరోసారి లావణ్య వచ్చింది. గతంలో డ్రగ్స్ కేసులో అనుమానితుడు మస్తాన్ సాయి, బిగ్ బాస్ ఫేం ఆర్జే శేఖర్ బాషా పై ఫిర్యాదు చేసింది.మస్తాన్ సాయి, శేఖర్ బాషా ఇద్దరు కలిసి తనను డ్రగ్స్ కేసులో ఇరికించే ప్రయత్నం చేసారని లావణ్య అంటోంది. ఆధారాలతో సహా పోలీసులకు ఫిర్యాదు చేసింది. మస్తాన్ సాయి, శేఖర్ బాషా మాట్లాడుకున్న ఆడియో లను పోలీసులకు అందించింది. తనతో పాటు మరో యువతి ని కూడా ఇరికించే ప్లాన్ చేశాని లావణ్య ఆరోపణ.లావణ్య అడ్వకేట్, నాగూర్ బాబు మాట్లాడుతూ బిగ్ బాస్ ఫేం శేఖర్ బాషా పై ఫిర్యాదు చేసింది లావణ్య. లావణ్య తోపాటు మరో యువతి ని డ్రగ్స్ కేసులో ఇరికించాలని ప్లాన్ చేసారు.. లావణ్య ఇంట్లో ఒక పార్టీ పెట్టుకుందాం.. పార్టీకి ఆ యువతిని కూడా పిలుద్దాం. పార్టీలో డ్రగ్స్ పెట్టి అక్కడి నుంచి జారుకుందాం అని శేఖర్ బాషా, మస్తాన్ సాయి మాట్లాడుకున్న ఆడియో క్లిప్ లను కూడా పోలీసులకు ఇచ్చింది. ఇందుకోసం 130 గ్రాముల ఎండిఎంయే డ్రగ్స్ కూడా తీసుకున్నాను అని మస్తాన్ సాయి కి వీడియో కాల్ చేసి చెప్పాడు. వాటిని కూడా అందించామని అన్నారు.

## నారాయణ కాలేజీని తరలించండి

రాచకొండ : హయత్ నగర్ సామ నగర్ లో ఉన్న నారాయణ కళాశాల ముందు కాలనీవాసులు ఆందోళనకు దిగారు.. నారాయణ కళాశాల ఇంటర్మీడియట్ హాస్టల్ విద్యార్థులు.. కాలనీ మహిళలు రోడ్డు పై వెళ్తున్నపుడు, ఇంట్లో బాల్కనీ లో ఉన్నపుడు, పైకి పేపర్ రాకెట్లు విసిరేస్తు,లేజర్ లైట్లు కొడుతూ బూతు మాటలు తిడుతున్నారని, స్నానం చేసి వచ్చి కిటికీలో నుండి టవల్ విప్పి న్యూడ్ గా చూడమంటూ కేకలు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో ఉండాలంటే కూడా భయంగా ఉందంటూ కళాశాల ముందు ఆందోళనకు దిగారు. కాలనీ మహిళలు వారి కుటుంబ సభ్యులు, ఇంట్లో బాల్కనీలో ఉండి కూడా ఏదైనా పని చేసుకుంటే అసభ్యంగా కామెంట్స్ చేస్తున్నారని ఇక్కడ ఉన్న నారాయణ కళాశాల యజమాన్యానికి చెప్పిన పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు, నారాయణ కళాశాల యాజమాన్యం పిల్లలకు చదువు నేర్పించడం లేదు. ఇలా మహిళలతో బూతుగా ప్రవర్తించాలని నేర్పిస్తున్నారని మహిళలు అన్నారు.ఈ కళాశాల ఇక్కడ నుండి తీసివేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## వ్యక్తి దారుణ హత్య

### - బషీరాబాద్ నవల్గా గేటు వద్ద ఘటన

వికారాబాద్ : ఓ వ్యక్తి తలపై గుర్తుతెలియని వ్యక్తులు బండరాళ్లతో మోది దారుణ హత్యకు పాల్పడ్డారు. ఈ సంఘటన తాండూరు నియోజకవర్గం బషీరాబాద్ మండలం నవల్గా గేటు సమీపంలో వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. నవల్గా గ్రామానికి చెందిన మాల శ్యామప్ప గ్రామ సమీపంలోని గేటు వద్ద హత్యకు గురయ్యారు. మంగళవారం ఉదయం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న బషీరాబాద్ ఎస్ఐ శంకర్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. గుర్తు తెలియని వ్యక్తులు శ్యామప్ప తలపై బండరాళ్లతో మోది హత్య చేసినట్లు అనుమానాలు వ్యక్తం చేశారు. సంఘటనా స్థలంలో ఎస్ఐ శంకర్ వివరాలను సేకరించారు. గ్రామస్తులతో మాట్లాడి హత్యకు గల కారణాలను ఆరా తీశారు. గ్రామానికి చెందిన శ్యామప్పను గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేయడంతో స్థానికంగా ఈ సంఘటన కలకలం రేపింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మాది ముగ్గురు సభ్యుల వ్యవస్థ

న్యూఢిల్లీ : ఎన్నికల కమిషన్ (ఇసి)ని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) రాజీవ్ కుమార్ నడుపుతున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చేసిన ఆరోపణలను ఇసి మంగళవారం తిప్పికొట్టింది. తమది ముగ్గురు సభ్యుల సంస్థ అని ఇసి సుస్పష్టం చేసింది. ఢిల్లీ ఎన్నికల్లో ఎన్నికల కమిషన్‌ను అపఖ్యాతి పాలుజేయడానికి ఆప్ 'పదే పదే ఉద్దేశపూర్వకంగా పాల్పడుతున్న ఒత్తిడి ఎత్తుగడలను' తాము ఉమ్మడిగా గమనించామని ఇసి తెలియజేసింది. ఇసి ఏక సభ్య సంస్థ అనే అభిప్రాయాన్ని సృష్టిస్తున్నారని కమిషన్ విమర్శించింది.'రాజ్యాంగబద్ధమైన సంయమనం పాటించాలని తాము నిర్ణయించుకున్నామని, అటువంటి విమర్శలను తెలివిగా దిగమింగుకుంటున్నామని, అటువంటి నిందారోపణలకు ప్రభావితం కారాదని నిర్ణయించుకున్నామని ఇసి 'ఎక్స్'లో ఒక పోస్ట్‌లో తెలిపింది. బిజెపి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనను ఇసి అలక్షం చేస్తోందని ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ సహా పార్టీ అగ్ర నాయకులు ఆరోపించారు.రిటైర్‌మెంట్ అనంతర బాధ్యత స్వీకారం ఉద్దేశంతో రాజీవ్ కుమార్ బిజెపిపై చర్య తీసుకోవడం లేదని కేజ్రీవాల్ ఆరోపించారు. రాజీవ్ కుమార్ 65వ ఏట ప్రవేశించిన మీదట ఈ నెల 18న పదవీ విరమణ చేయనున్నారు. జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధు ఇతర ఎన్నికల కమిషనర్లు.'ఇసిఐ ఏక సభ్య సంస్థ అన్నట్లుగా ఢిల్లీ ఎన్నికల్లో ఇసిఐని అపఖ్యాతి పాలుజేయడానికి పదే పదే పాల్పడుతున్న ఒత్తిడి ఎత్తుగడలను ముగ్గురు సభ్యుల కమిషన్ ఉమ్మడిగా గమనించింది, అటువంటి విమర్శలను తెలివిగా దిగమింగుకుంటూ రాజ్యాంగబద్ధమైన సంయమనం పాటించాలని, అటువంటి నిందారోపణలకు ప్రభావితం కారాదని నిర్ణయించుకున్నాం' అని ఎన్నికల కమిషన్ తన 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేసింది. కమిషన్ ఈ విధంగా స్పందించడం అరుదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బుధవారం జరగనున్నాయి.

## భూ సమస్యలను వేగంగా పరిష్కరించాలి

రాయచోటి :రాష్ట్ర ప్రభుత్వం భూ వివాదాలు లేని గ్రామాలే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా సదస్సుల్లో అందిన భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవిన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాజంపేట ఎంపీడీవో కార్యాలయంలో మండలానికి సంబంధించి పి జి ఆర్ ఎస్ మరియు రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తుల పరిష్కారం అంశంలో సబ్ కలెక్టర్ నైదియాదేవితో కలిసి తాసిల్దారు, మండల సర్వేయర్, వీఆర్వోలతో కలెక్టర్ సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూభూ సమస్యలను పరిష్కరించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని తెలిపారు. రాజంపేట మండలానికి సంబంధించి పి జి ఆర్ ఎస్ ద్వారా 26 భూ వివాదాలు అర్జీలు అందాయని, అలాగే రెవెన్యూ సదస్సులలో 271 దరఖాస్తులు అందాయన్నారు. వీటిని నిర్ణీత కాల పరిమితిలోగా క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి నాణ్యతతో వేగంగా పరిష్కరించాలని సూచించారు. పి జి ఆర్ ఎస్ లేదా రెవిన్యూ సదస్సులలో గ్రామంలో అన్నదమ్ముల సమ్యస్యలు, మ్యుటేషన్స్, సరిహద్దు సమస్యలు ఎక్కువగా వస్తూ ఉంటాయని సమన్వయంతో అందరూ కలసి వాటిని పరిష్కరించడంతో మరింత సులభతరం అవుతుందని అన్నారు. మ్యుటేషన్స్ లో సదరు కుటుంబ సభ్యులు భాగ పరిష్కారం చేసుకొని వస్తే త్వరగా మ్యుటేషన్ చేయడం జరుగుతుందని దరఖాస్తుదారులకు వివరించాలన్నారు. ఒకవేళ వారు స్పందించకుంటే చట్ట ప్రకారం నోటీసులు జారీ చేసి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. దరఖాస్తుల పరిష్కారంపై స్వయంగా పర్యవేక్షణ చేయాలని సబ్ కలెక్టర్కు సూచించారు. రెవిన్యూ సర్వీసులు ఒక క్లిష్టమైన ప్రక్రియ. ప్రజలతో మంచిగా గౌరవంగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాల్సి ఉంటుంది.ఎప్రభుత్వ నిబంధనలు మార్గదర్శకాల మేరకు విధి నిర్వహణలో నిక్కచ్చిగా పనిచేసినప్పుడు ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. నిక్కచ్చిగా పనిచేసినప్పుడు ఒత్తిడిలు రావడం సహజమని.అంతమాత్రాన అధైర్య పడకుండా నిబంధనల మేరకు పనిచేయాలని సూచించారు. మీరందరూ ఒక కుటుంబంలా కలిసి పని చేసినప్పుడు సమస్యను అధిగమించే అవకాశం ఏర్పడుతుంది. ఎవరి పైన అయినా ఒత్తిడి ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు.అంతకు ముందుగా రాజంపేట మండలం బ్రాహ్మణపల్లి లో సర్వేనెంబర్ 101/3 లో అందిన మ్యుటేషన్ పరిష్కారం అంశాన్ని క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు.

## పరిధి దాటేస్తున్న ఎమ్మెల్యేలు...ఎమ్మెల్సీలు

హైదరాబాద్ : తెలంగాణలో రాజకీయాలు రంజుగా మారుతున్నాయి. ఇన్ని రోజులు అధికార ప్రతిపక్షాల మధ్య విమర్శలు, ఆరోపణలు, సవాళ్లు, ప్రతిసవాళ్లు, దూషణలు జోరుగానే సాగాయి.. ఇంకా సాగుతూనే ఉన్నాయి. ఈ పర్వం కొనసాగుతుండగానే అధికార కాంగ్రెస్ పార్టీలో లుక లుకలు మొదలయ్యాయి. కొంతమంత్రి నేతలు అధిష్ఠానానికి కొరకరాని కొయ్యలుగా మారుతున్నారు. మొన్నటివరకు ఒకరిద్దరు సీనియర్లు మాత్రమే సొంత పార్టీ మీద అసహనం వ్యక్తం చేయగా.. ఇప్పుడు జూనియర్లు కూడా మొదలుపెట్టేశారు. వాళ్లైనా కొంచెం ఆచీ తూచి మీడియా ముందు మాటలు వదిలేవారు కానీ.. అధిష్ఠానానికి ఏకు మేకై కూర్చున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ మాత్రం.. సొంత ప్రభుత్వంపైనే దారుణమైన వ్యాఖ్యలు చేస్తుండటం ఇప్పుడు కాంగ్రెస్ శ్రేణులను తీవ్ర ఆగ్రహాన్ని తెప్పిస్తోంది.ఈ క్రమంలోనే.. కాంగ్రెస్ పార్టీ నేతలు తీన్మార్ మల్లన్నపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హన్మకొండ వేదికగా నిర్వహించిన బీసీ రాజకీయ యుద్ధభేరీ సభలో తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లోనే కాదు.. సొంతపార్టీలో అగ్గి రాజేస్తున్నాయి. బీసీ రాగం ఎత్తుకున్న తీన్మార్ మల్లన్న పార్టీలోని ఓ వర్గం నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేయటం.. తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ క్రమంలోనే.. కాంగ్రెస్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఘాటుగా స్పందించారు.చింతపండు నవీన్ కుమార్ పరిధి దాటి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్గొండలో స్వయంగా తాము డబ్బులు పెట్టి.. నవీన్‌ను ఎమ్మెల్సీగా గెలిపించుకున్నామని చెప్పుకొచ్చారు. కావాలనే ఓ వర్గాన్ని నవీన్ టార్గెట్ చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తీన్మార్ మల్లన్నను వదిలే ప్రసక్తే లేదన్నారు. నవీన్‌పై తప్పకుండా పార్టీ అధిష్ఠానం చర్యలు తీసుకుంటుందని అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.కాగా.. హన్మకొండలో నిర్వహించిన బీసీ రాజకీయ యుద్ధభేరి సభలో తీన్మార్ మల్లన్న సొంత పార్టీ నేతలపైనే అనుచిత వ్యాఖ్యలు చేయటం అగ్గిరాజేసింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ నాయకుడే ముఖ్యమంత్రి కావటం ఖాయమని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు రేవంత్ రెడ్డే చివరి ఓసీ సీఎం అని తీన్మార్ మల్లన్న వ్యాఖ్యానించారు. తెలంగాణకు బీసీలే ఓనర్లు అని చెప్పుకొచ్చిన మల్లన్న.. బీసీలు ఆర్థికంగా వెనకబడ్డారని చెప్పటం నిజం కాదన్నారు. అవసరమైతే బీఆర్ఎస్ పార్టీని కొనేంత డబ్బు బీసీల దగ్గర ఉందని చెప్పుకొచ్చారు. మరోవైపు.. బీసీ వర్గాలు ఏడాదికి రూ.1.20 లక్షల కోట్లు రాష్ట్ర ఖజానాకు జమ చేస్తుంటే.. ప్రభుత్వం మాత్రం కేవలం రూ.9 వేల కోట్లే కేటాయిస్తుందని తీన్మార్ మల్లన్న అగ్గిమీద గుగ్గిలమయ్యారు. మధ్యలో కొన్ని రాయలేని అనుచితమైన పదాలు కూడా వాడటం గమనార్హం. రాబోయే అన్ని ఎన్నికల్లో బీసీలు పోటీ చేసి ఐక్యంగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. తీన్మార్ మల్లన్న చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో దుమారం రేపుతున్నాయి. అసలు తీన్మార్ మల్లన్న ఏ పార్టీ అంటూ కామెంట్లు చేస్తున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అయ్యిండి.. సొంత ప్రభుత్వంపై ఓ బహిరంగ సభలో ఇంత దారుణమైన కామెంట్లు చేస్తుంటే.. పార్టీ అధిష్ఠానం ఎలాంటి చర్యలు తీసుకోదా అంటూ ప్రశ్నలు సంధిస్తున్నారు. ఆ ప్రశ్నలు సంధిస్తున్న వారితో సొంత పార్టీ నేతలు, శ్రేణులే ఎక్కువగా ఉండటం గమనార్హం.

## పోలీస్ క్రీడల్లో రాణించిన డబ్ల్యూపిసిలు

### - అభినందించిన రామగుండం సిపి

కమాన్ పూర్ : మూడవ తెలంగాణ స్పోర్ట్స్ మీట్ లో కమాన్ పూర్ మహిళ పోలీసులు రాణించారు. ఇందులో కూరపాటి శ్రీలత కబడ్డీ తోపాటు యోగాలో రాణించి సిల్వర్ మెడల్ అవార్డులను అందుకుంది. ఈమెతో ఎలుకపల్లి జాహ్నవి జిమ్నాస్టిక్ లో వాల్టింగ్ టేబుల్ లో కాంస్య పథకం అందుకుంది. ఇటీవల కాళేశ్వరం జోన్ రామగుండం కమిషనరేట్ పరిధిలో జరిగిన కబడ్డీ పోటీల్లో రాష్ట్ర జట్టుకు కూరపాటి శ్రీలత క్యాప్టెన్సీ వహించారు. కబడ్డీలో రాణించి రాష్ట్ర స్థాయి వరకు వెళ్లారు. అలాగే యోగ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకొని మన్ననలను పొందారు. వీరిని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ గోదావరిఖని ఏసిపి మడత రమేష్, గోదావరిఖని టూ టౌన్ సిఐ నక్క ప్రసాదరావు కమాన్ పూర్ ఎస్సైలు కొట్టే ప్రసాద్ రవళి తో పాటు ఏఎస్ఐలు బాలాజీ నాయక్ రహీం ఖలీల్ ఖాన్ సిబ్బంది బాపన్న బాలు అభినందించారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన మాజీ గ్రంథాలయ డైరెక్టర్

కమాన్ పూర్ : రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబును పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ ఇజ్జగిరి రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. సిఎం రేవంత్ రెడ్డితో కలిసి సింగపూర్, దావోస్ పర్యటనలు దిగ్విజయంగా పూర్తిచేసుకుని రూ.1.79 లక్షల కోట్లు పెట్టుబడులను మన రాష్ట్రానికి సాధించుకుని తీసుకవచ్చిన ఐటీ,మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని మర్యాద పూర్వకంగా హైదరాబాద్ సచివాలయం లో కలిసి అభినందనలు తెలిపిడం జరిగింది... ప్రతి ఒక్క జిల్లాలో,నియోజక వర్గాల్లో నిరుద్యోగులకు ఐటీ, సాఫ్ట్వేర్ ,హార్డ్వేర్ , ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ మీద కోచింగ్ సెంటర్ లు పెట్టించి గ్రామీణ యువతి యువతులకు ఉపాధి కల్పించాలని కోరడం జరిగింది.

## రీజనల్ రింగ్ రోడ్ కోసం నిధుల కసరత్తు

హైదరాబాద్ : తెలంగాణకే తలమానికంగా నిలవనున్న రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణంపై కేంద్ర, రాష్ట్రాల మధ్య దోబూచులాట కొనసాగుతోంది. ఉత్తరభాగం పనులకు సై అన్న కేంద్రం.... దక్షిణభాగంపై నోరుమెదపడం లేదు. రెండు వైపులు ఒకేసారి చేపట్టాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విజ్ఞప్తి చేసినా.... కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేదు. దాంతో తెలంగాణ ప్రభుత్వం సొంతంగా నిర్మించనుందా అనే చర్చ మొదలైంది. నిధుల సేకరణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది ప్రాంతీయ వలయరహదారి దక్షిణభాగం నిర్మాణంపై రాష్ట్రప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. డీపీఆర్ తయారీకి ఇప్పటికే టెండర్లు ఆహ్వానించింది. మొదటిసారి ఒక్క బిడ్ కూడా దాఖలు కాకపోవడంతో రెండోసారి మళ్లీ టెండర్లు పిలవగా...మార్చి 9 వరకు గడవు ఉంది. దక్షిణభాగం పనులకు సుమారు రూ.14 వేల కోట్లు అవసరమని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. నిధులు సేకరణ, ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు సైతం పిలిచింది. అలాగే వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌కు సలహాలు, సూచనలు ఇవ్వడానికి సైతం టెండర్లు ఆహ్వానించింది. ప్రాంతీయ వలయ రహదారి ఉత్తరభాగం నిర్మాణంపై ఆసక్తి చూపుతున్న కేంద్రం దక్షిణభాగంపై మాత్రం అంతగా ఆసక్తి చూపడం లేదు. దీంతో కేంద్రం చేతులెత్తేస్తే...రాష్ట్ర ప్రభుత్వమే ఈ పనులు చేపట్టేందుకు ఉన్న అవకాశాలను సైతం రేవంత్‌రెడ్డి సర్కార్ ఆలోచిస్తోంది. నిధుల సమీకరణం ఎలా చేయాలన్నదానిపై దృష్టిసారించింది. ఇప్పిటికే పలుమార్లు దక్షిణభాగం పనులు తామే చేపడతామని సైతం ప్రకటించింది. నిధుల సమీకరణ కోసం ప్రపంచ బ్యాంకు, జైకా, ఏడీబీ సాయం తీసుకోవాలని యోచిస్తుంది. దక్షిణభాగం పనులు చేపట్టాలని కేంద్రాన్ని కోరుతూనే... ప్రత్యామ్నయంగా రాష్ట్రప్రభుత్వం సైతం తన పని తాను చేసుకుంటూపోతోంది. డీపీఆర్, పీఎంయూ, నిధుల సేకరణ వంటి వాటికి టెండర్లు పిలిచి...బిడ్ దక్కించుకునే కన్సల్టెన్సీ సంస్థ ఇచ్చే నివేదికనే కేంద్రానికి ఇచ్చి దాని ఆధారంగా ఈ పనులు కొనసాగించే అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర ఉన్నాతాధికారులు తెలిపారు...తెలంగాణ రీజనల్ రింగ్ రోడ్ ఉత్తరభాగం పనులకు ఇప్పటికే జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ టెండర్లు ఆహ్వానించింది. దీనికి సంబంధించి ఫిబ్రవరి 17న బిడ్‌లు తెరవనున్నారు. ఐదు ప్యాకేజీల్లో చేపట్టనున్న ఈ పనులు సంగారెడ్డి జిల్లాలోని గిర్మాపూర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లాలోని తంగడ్‌పల్లి వరకు మొత్తం 161.518 కిలోమీటర్ల మేర సాగనున్నాయి. ఉత్తర భాగం పనులకే రూ.7,104.06 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. టెండర్లు దక్కించుకున్న సంస్థ రెండేళ్లలో ఈ పనులు పూర్తి చేయాలి. అయితే ఉత్తరభాగం పనులతోపాటు దక్షిణభాగం పనులు సైతం సమాంతరంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దాదాపు 189.20 కిలోమీటర్ల మేర చేపట్టనున్న ఈ పనులకు రూ.14వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తోంది.ప్రాంతీయ వలయ రహదారి నిర్మాణంతో తెలంగాణ రూపురేఖలే పూర్తిగా మారిపోనున్నాయి. భూముల ధరలు పెరగడంతోపాటు స్థిరాస్థి వ్యాపారం వృద్ధి చెందనుంది. అలాగే తెలంగాణలోని ప్రతి నగరం, పట్టణానికి జాతీయ రహదారితో అనుసంధానం ఏర్పడనుంది. ముఖ్యంగా కేపిటెల్ సిటీ హైదరాబాద్‌కు వచ్చే మార్గం సుగమం కానుంది. ఇప్పటికే అందుబాటులో ఉన్న ఓఆర్‌ఆర్... హైదరాబాద్‌కు మణిహారంగా మారింది. దేశంలోని ఏ రాజధానికి లేని విధంగా...రాజధాని చుట్టూ 150 కిలోమీటర్లకు పైగా నిర్మించిన ఈ ఎక్స్‌ప్రెస్ వేతో నగరంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతోపాటు... సమీపప్రాంతాలన్నీ అభివృద్ధి చెందాయి. ఇప్పుడు కొత్తగా నిర్మించనున్న ఆర్‌ఆర్‌ఆర్‌తో మరింత అభివృద్ధి సాధ్యమవుతుంది. ఈరెండు వలయ రహదారుల మధ్య ప్రాంతాన్ని తెలంగాణ ప్రభుత్వం వ్యూహాత్మక అభివృద్ధి ప్రాంతంగా భావిస్తోంది.




## మనోహరాబాద్ లో డ్రై పోర్టు

మెదక్ : సముద్ర ప్రాంతాల్లో పోర్టులు (ఓడరేవులు) ఉంటాయనే విషయం తెలిసిందే. కానీ సముద్రం లేని చోట నిర్మించే పోర్టులనే డ్రై పోర్ట్ అంటారు. ఇటీవల దావోస్ లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి బృందం.. పెట్టుబడులను అట్రాక్ట్ చేసేందుకు తెలంగాణలో డ్రై పోర్ట్ నిర్మిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ పోర్టును మచిలీపట్నం రోడ్డు, రైలు మార్గాల ద్వారా అనుసంధానం చేస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనతో డ్రై పోర్ట్ అనేది ఆసక్తికరంగా మారింది. డ్రై పోర్ట్ గురించి డిస్కషన్ మొదలైంది.డ్రై పోర్ట్ అని ఎందుకు అంటారంటే.. ఇది సముద్రానికి దగ్గరగా ఉండదు. అందుకే అలా పిలుస్తారు. డ్రై పోర్టుని మల్టీ మోడల్ లాజిస్టిక్స్ సెంటర్ అని కూడా పిలుస్తారు. దీన్ని రోడ్డు, రైలు మార్గాల ద్వారా పోర్టులకు (ఓడ రేవు) కనెక్షన్ చేస్తారు. ఇక, ఇవి.. ఎక్స్ పోర్ట్, ఇంపోర్ట్ లకు ట్రాన్సిట్ హబ్స్ గా (రవాణ కేంద్రంగా) ఉంటాయి.కంటైనర్ యార్డులు, వేర్‌హౌస్‌లు, కార్గో నిర్వహణ సామాగ్రి, ఎక్స్ పోర్ట్, ఇంపోర్ట్ క్లియరెన్స్‌కు డ్రై పోర్ట్‌లో అధికార యంత్రాంగం, ఇతర వ్యవస్థ ఉంటుంది. సీ పోర్ట్ తరహాలోనే ఇక్కడా కస్టమ్స్ వ్యవస్థ ఉంటుంది. డ్రై పోర్ట్‌కు కనెక్ట్ చేసిన సీ పోర్ట్ ద్వారా వస్తువులు ఎగుమతి, దిగుమతి చేసుకోవచ్చు. డ్రై పోర్ట్ వల్ల సీ పోర్టులపై భారం తగ్గుతుంది.తెలంగాణలో డ్రై పోర్ట్ నిర్మాణంపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇందుకోసం సంగారెడ్డి జిల్లా వేదిక కానుందని సమాచారం. తూప్రాన్ సమీపంలోని మనోహరాబాద్‌లో డ్రై పోర్ట్ నిర్మించనున్నారని తెలుస్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో.. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా డ్రై పోర్ట్ నిర్మిస్తాయట. ఇందుకోసం 350 ఎకరాల భూసేకరణ జరిగినట్లు సమాచారం.డ్రై పోర్ట్ నిర్మాణానికి మనోహరాబాద్ ప్రాంతాన్ని ఎంచుకోవడానికి కారణం లేకపోలేదు. మనోహరాబాద్ ప్రాంతం జాతీయ రహదారికి సమీపంలో ఉంటుంది. పైగా.. డ్రై పోర్ట్ ను రోడ్డు, రైలు మార్గం ద్వారా మచిలీపట్నం పోర్టుకు అనుసంధానించడానికి అనువుగా ఉంటుందట.తెలంగాణలో డ్రై పోర్ట్ నిర్మాణ ప్రతిపాదన ఇప్పటిది కాదు. రాష్ట్ర ఆవిర్భావం నుంచి దీని నిర్మాణం గురించి చర్చ నడుస్తోంది. 2015 జులైలో తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ డ్రై పోర్ట్ పై ఒక ప్రకటన చేసింది. నల్గొండ జిల్లాలో డ్రైపోర్ట్ ఏర్పాటుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నాలు కూడా చేసిందట. డ్రై పోర్ట్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వానికి, చైనాకు చెందిన నిర్మాణరంగ సంస్థకు 2015లో ఎంవోయూ కుదిరినట్టు సమాచారం. ఆ తర్వాత 2021 జులైలో నల్గొండ దగ్గర 1400 ఎకరాల్లో డ్రై పోర్ట్ నిర్మాణ ప్రతిపాదనకు కేసీఆర్ సర్కార్ ఆమోదం కూడా తెలిపిందట.

డ్రై పోర్ట్‌తో అనేక ఉపయోగాలు..

డ్రై పోర్ట్ వల్ల ఆర్థికంగా లాభం

కార్గో నిర్వహణ, స్టోరేజ్, ప్రాసెసింగ్ స్థానికంగా చేసుకునే వెసులుబాటు

మచిలీపట్నం పోర్టు ద్వారా ఎగుమతులు, దిగుమతులు

## రిటైర్డ్ ఉద్యోగులను పట్టించుకోక పోవడం దురదృష్టకరం

కమాన్ పూర్ : రిటైర్డ్ సింగరేణి కార్మికులను పట్టించుకోవడం దురదృష్టకరమని సింగరేణి అల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గౌతమ్ శంకరయ్య అన్నారు. ఎన్నోఒడిదుడుకులతో కొన్ని వందల కోట్ల నష్టాలలో ఉన్న సింగరేణి సంస్థను ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రక్తాన్ని చెమటగా మార్చి అంచలంచలుగా ఎదగడానికి కృషి చేసి,ప్రపంచములో పేరు ఉన్న సంస్థలలో ఒకటిగా ఉండడానికి కృషి చేసి భారత దేశానికి వెలుగులు ఇస్తూ తెలంగాణ అభివృద్ధి లో భాగస్వాములైన రిటైర్డ్ సింగరేణి ఉద్యోగులను యాజమాన్యం కాని ప్రభుత్వాలు కాని పట్టించుకోక పోవడం దురదృష్టకరం అని స్పష్టం చేశారు.రిటైర్డ్ ఉద్యోగులు చాల మంది రూ. ఒక్కో రిటైర్డ్ కార్మికునికి ఎనిమిది వందల నుండి కేవలం 2000 వరకు పెన్షన్ తో ఎన్నో ఇబ్బందులతో కాలం ఎల్లధీయడం జరుతుంది అని పేర్కొన్నారు. 11 వ వేజ్ బోర్డుకు సంబంధించిన పెన్షన్ ఇంక రివైజ్ చేయకపోవడం వలన పెన్షనర్లు చాల ఇబ్బందులకు గురవుతున్నారు అని పేర్కొన్నారు. సి పి ఆర్ ఎం ఎస్ హెల్త్ కార్డులు చాల మందికి చివరి స్టేజి కి వచ్చినవి,హాస్పిటల్లో కూడా చాలా ఇబ్బందులు పెడుతున్నారు. కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మరియు కోల్ బెల్టు కు సంబంధించిన ఎంపీ లు చొరతీసుకొని సింగరేణి టెటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ కనీసం రూ.2000 వేలు ఉండే విధంగా, ఉద్యోగులు ప్రతి నెల తీసుకునే పెన్షన్ సంవత్సరానికి 5 శాతం పెచ్చేవిధంగా,11 వ వేజ్ బోర్డుకు సంబంధించిన పెన్షన్ రెవైజ్ చేసి ఇప్పించే విధంగా మరియు సి పి ఆర్ ఎం యస్ హెల్త్ కార్డులు ద్వారా ఇచ్చే 8 లక్షల రూపాయలు ఇప్పుడు వచ్చే రోగాలకు సరిపోక చాల ఇబ్బందులు పడుతున్నారు అన్నారు.8 లక్షల రూపాయలు ఐపోయిన వారికి మరోసారి అవకాశం ఇచ్చే విధంగా కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి వర్యులు కృషిచేసి రిటైర్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుకుంటున్నాము అని స్పష్టం చేశారు.



## పుల్లా ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో డప్పుల పంపిణీ

**వేద న్యూస్, కమలాపూర్ :**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో పుల్ల ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉన్న డప్పు కళాకారులకు 300 డప్పులు పంపిణీ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చిన లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమానికి తమ వంతుగా డప్పు కళాకారులకు 300 డప్పులు డొనేట్ చేసినట్లు వారు తెలిపారు. డప్పుల పంపిణీ జరిగిన అనంతరం బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కళాకారులు డప్పులతో ర్యాలీ తీసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా యూనివర్సిటీ ఎంప్లాయిస్ కాన్ ఫె డరేషన్ ఉపాధ్యక్షులు పుల్ల శ్రీనివాస్, రిటైర్డ్ ఏసిపి పుల్ల సంజీవ్, సినీ గేయ రచయిత, లక్ష డబ్బులు వేల గొంతులు కార్యక్రమ స్టేట్ కోఆర్డినేటర్ మిట్టపల్లి సురేందర్, పుల్ల కొమురయ్య, పుల్ల కిషన్, పుల్ల శ్రీనివాస్, పుల్ల శోభన్, పుల్ల వినోద్ కుమార్, పుల్ల కుమార్, పుల్ల రాజేష్, పుల్ల రాజు, డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన వికసిత్ భారత్ జాతీయ సదస్సు

**వేద న్యూస్, కరీంనగర్ :**

శాతవాహన విశ్వవిద్యాలయం, అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో వికసిత్ భారత్ఏ2047 ఇండియా విజన్ ఫర్ డెవలప్మెంట్" అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు బుధవారం ముగిసింది. ఈ సదస్సు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రిటైర్డ్ ఐఏఎస్, శాతవాహన విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి టీ. చిరంజీవులు, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ అండ్ రీసెర్చ్ సదరన్ రీజియన్ డైరెక్టర్ ప్రొఫెసర్. బి.సుధాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఐఏఎస్ టి.చిరంజీవులు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చినప్పటి నుండి భారతదేశం సాధించిన విజయాలను గుర్తించాలని భారత ఆర్థిక వ్యవస్థ ఎన్నో సమస్యలకు పరిష్కారాలను సూచించిందని వికసిత్ భారత్ యొక్క లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేసినట్లయితే భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా అవతరించడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ యు.ఉమేష్ కుమార్ మాట్లాడుతూ నేను పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి విశ్వవిద్యాలయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశానని అందులో భాగంగా విశ్వవిద్యాలయానికి ఇంజనీరింగ్, న్యాయ, ఏం.ఫార్మసీ కోర్సులకు ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకువచ్చానని ఉద్ఘాటించారు. శాతవాహన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ రవికుమార్ జాస్తి మాట్లాడుతూ భారతదేశం వర్తక వాణిజ్య రంగాలలో ప్రపంచ దేశాల మార్కెట్లతో పోటీ పడుతుందని ఇదే వికసిత్ భారత్ కు ఒక సంకేతమని వివరించారు. మరొక్క విశిష్ట అతిథి ప్రొఫెసర్. బి.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ, పారిశ్రామిక రంగము మరియు సేవా రంగాలలో స్థిరమైన వృద్ధి సాధించినప్పుడు భారతదేశము ఒక అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుందని ఉద్బోధించారు.విసి ఓఎస్ డి డాక్టర్. డి.హరికాంత్ మాట్లాడుతూ భారతదేశం అన్నిరంగాలలో అభివృద్ధి సాధిస్తుందని త్వరలోనే అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుందని వివరించారు. సెమినార్ డైరెక్టర్, అర్థశాస్త్ర విభాగపు హెచ్.ఓ.డి డాక్టర్ కోడూరి శ్రీవాణి మాట్లాడుతూ రెండు రోజుల జాతీయ సదస్సులో నాలుగు టెక్నికల్ సెషన్స్ ద్వారా యాభై మంది ఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధకులు తమ పరిశోధనా పత్రాలను సమర్పించి చర్చల్లో పాల్గొన్నట్లు పేర్కొన్నారు.ఈ రెండు రోజుల జాతీయ సదస్సులో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సురేపల్లి సుజాత, మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యం. వరప్రసాద్, యుజిసి అఫైర్స్, ఉమెన్ సెల్ డైరెక్టర్ డాక్టర్. కే .పద్మావతి, డాక్టర్ .మహ్మద్ జాఫర్ జర్రి, డాక్టర్. అబ్రహం బాకీ, డాక్టర్. బేగం , డాక్టర్ మునావర్ , విద్యాసాగర్ కనకయ్య డా.తిరుపతి, డా.ఫాతిమా సుల్తానా బేగం, డా.జమున, వెంకటేష్ విశ్వవిద్యాలయ అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు బోధినేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుబీమాను వెంటనే అందజేయాలి

**వేద న్యూస్, ఎల్కతుర్తి:**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సూరారం గ్రామ రైతు బచ్చు రాజేశ్వరరావు కుటుంబ సభ్యులను తెలంగాణ రైతు రక్షణ సమితి (టీఆర్ఆర్ఎస్) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగె భాస్కర్ పరామర్శించారు. బుధవారం ఆయన సూరారం గ్రామస్తులు ఈ.రవీందర్‌రావు, తంగెడ ఉమపతిరావు, వినయ్ రావు, శ్రవణ్,ప్రశాంత్ రావు తదితరులతో కలిసి బచ్చు రాజేశ్వరరావు ఇంటికెళ్లారు. రాజేశ్వరరావు చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ వారు వెంటనే రైతు బీమాను బాధిత కుటుంబానికి అందజేయాలన్నారు. గత ప్రభుత్వంలో ప్రమాదవశాత్తు రైతుకు ఏదైనా జరిగితే సుమారు పది రోజుల్లోనే బీమా డబ్బులు కుటుంబ సభ్యులకు అందేవని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం అదే విధంగా రైతుకు అండగా నిలవాలని తెలంగాణ రైతు రక్షణ సమితి పక్షాన డిమాండ్ చేశారు.







# కార్యదక్షుడు ‘ఇంజపెల్లి’

- పంచాయతీ సెక్రెటరీగా ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న నరేశ్
- వారి ఉద్యోగ సంఘంలోనూ కీలక బాధ్యతల్లో యువ కార్యదర్శి
- విద్యతో పేదరికాన్ని జయించిన మట్టిలో మాణిక్యం మోరంచపల్లివాసి
- సక్కని మనసున్న అధికారిగా గుర్తింపు.. సోషల్ సర్వీస్‌లోనూ ముందు వరుసలో..

**“కడు పేదరికం చుట్టుముట్టి తీవ్రసమస్యలు చదువుకు అడ్డంకిగా ఎదురైనా.. బెదరకుండా.. ఆటుపోట్లను అధిగమించి.. విద్యను ఆయుధంగా మలుచుకుని.. కష్టాల కొలిమిలో రగిలి.. తనలోని ప్రతిభకు పదునుపెట్టుకుని.. విద్యార్థి దశలోనే సర్కారీ కొలువు సాధించి.. యువత తమ లక్ష్యసాధనకు అకింఠిత దీక్ష, అంతులేని ఆత్మవిశ్వాసంతో కృషి చేస్తే.. లక్ష్యాన్ని సాధించొచ్చని మాటల్లో కాకుండే చేతల్లో నిరూపించిన ప్రత్యక్ష ఉదాహరణగా ఆయన నిలుస్తున్న సందర్భం”.. ఇదీ సంక్షిప్తంగా హనుమకొండ జిల్లా దామెర మండల పరిధిలోని ఒగ్లాపూర్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఇంజపెల్లి నరేశ్ స్టోరీ..**

**వేద న్యూస్, వరంగల్:**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి మండలం మోరంచపల్లి గ్రామంలో నిరుపేద దళిత కుటుంబానికి చెందిన నరేశ్.. ప్రస్తుతం గ్రేడ్-2 పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్నారు. విధి నిర్వహణలో ‘కార్యదక్షుడు’గా పేరుగాంచిన ఈ యువ అధికారి.. ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు. పంచాయతీ కార్యదర్శిగా వివిధ బాధ్యతలు నిర్వర్తిస్తున్న క్రమంలో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ.. నరేశ్ స్నేహ హస్తం చాచి పలు సేవా కార్యక్రమాలతో ముందు వరుసలో ఉంటున్నారు. మరో వైపున పంచాయతీ కార్యదర్శుల ఫోరం బాధ్యతల్లోనూ కీలకంగా వ్యవహరిస్తున్నారు. సెక్రెటరీగా తన విధులను నిబద్ధతతో నిర్వహిస్తుండటంతో పాటు ఇతర కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ తనకంటూ ఒక ప్రత్యేకతను ఇంజపెల్లి నరేశ్ చాటుకుంటున్నారు.

### ఆర్థిక స్థితిని అధిగమించేందుకు పార్ట్ టైం వర్క్..

లక్ష్యసాధనకు పేదరికం అసలు అడ్డుకాదని చెప్పడానికి నరేశ్ ప్రత్యక్ష ఉదాహరణ అని చెప్పొచ్చు. తల్లిదండ్రులు ఇంజపెల్లి బుచ్చమ్మ-లక్ష్మయ్యలకు ముగ్గురు సంతానం. కాగా, అందులో పెద్దవాడైన నరేశ్.. చిన్ననాటి నుంచి చదువుపై ఆసక్తి కనబరుస్తూ.. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని అధిగమించి విద్యను కొనసాగించారు. 1 నుంచి 5వ తరగతి వరకు మోరంచపల్లి సర్కారీ పాం˘శాలలో చదువుకున్న ఇంజపెల్లి..6,7 తరగతులు మొగుళ్లపల్లిలో ప్రభుత్వ సంక్షేమ హాస్టల్‌లో ఉండి పూర్తి చేశాడు. 8 నుంచి 10 వ తరగతి వరకు స్టేషన్ ఘన్‌పూర్ సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో అభ్యసించాడు. టెన్త్ క్లాస్ 2006లో పూర్తి చేశాడు. 527 మార్కులు సాధించి.. పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటాడు. ఇంటర్ భూపాలపల్లిలో, డిగ్రీ హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో కంప్లీట్ చేశాడు. విద్యాభ్యాసం సమయంలో చదువు, ఖర్చులకు డబ్బులు అందించే ఆర్థిక స్థితి తల్లిదండ్రులకు లేకపోవడంతో నరేశ్.. పార్ట్ టైం కేటరింగ్, కూలీ పని చేస్తూ.. ముందుకు సాగారు. నరేశ్ కు ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు. రెండో తమ్ముడు భూపాలపల్లి మున్సిపాలిటీలో జాబ్ చేస్తుండగా, మూడో అతను డిగ్రీ పూర్తి చేశారు.

### రైల్వే కొలువు వదిలి.. కార్యదర్శిగా

నరేశ్ డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న సమయంలోనే ఆయనకు రైల్వే(ఆర్ఆర్‌సీ)లో గేట్‌మెన్‌గా జాబ్ వచ్చిం ది. అది చేసుకుంటూనే.. పోటీ పరీక్షలకు సన్న ద్ధమై.. పంచాయతీ కార్యదర్శిగా ఉద్యోగం సంపా దించడం విశేషం.

> **గ్రూప్-1 ఆఫీసర్ కావడమే టార్గెట్**
>
> **నిజానికి గ్రూప్-1 ఆఫీసర్ కావడమే నా టార్గెట్. అందుకు పరిశ్రమించాను. కానీ, కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా పోటీ పరీక్షలకు సన్నద్ధమై.. పంచాయతీ సెక్రెటరీగా ఉద్యోగం సంపాదించి అందులో జాయిన్ అయ్యాను. ప్రజెంట్ నేను గ్రేడ్-2 పంచాయతీ సెక్రెటరీగా ఉన్నాను. గ్రేడ్-1 కార్యదర్శిగా ఉద్యోగోన్నతి వేకెన్సీస్‌ను బట్టి ఇస్తారు. నా రిటైర్‌మెంట్ 2053లో ఉండగా, ఆ లోపు జాబ్ చేసుకుంటూ వెళితే గ్రూప్-1 స్థాయి అధికారి వరకు చేరుకుంటానని నమ్మకం.**
>
> **- పంచాయతీ సెక్రెటరీ నరేశ్**

ఆ పంచాయతీ సెక్రెటరీ ఎగ్జామ్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 32వ ర్యాంకు సాధించి నరేశ్ సత్తా చాటారు.

### ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా సేవలు

ఇంజపెల్లి నరేశ్‌కు పంచాయతీ సెక్రెటరీగా తొలి పోస్టింగ్ ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ల గ్రామం కాగా, ఆ తర్వాత దామెర మండలకేంద్రానికి బదిలీ అయ్యా రు. ప్రస్తుతం ఒగ్లాపూర్ జీపీ పంచాయతీ సెక్రెటరీగా విధులు నిర్వర్తిస్తున్నారు. సెక్రెటరీగా విధి నిర్వహణలో స్థానిక ప్రజాప్రతినిధులు, జీపీ సిబ్బంది, ప్రజల సహకా రంతో ముందుకు వెళ్తున్నట్టు నరేశ్ వెల్లడించారు. తన ఉద్యోగ ధర్మ నిర్వహణకు తన జీవిత భాగస్వామి అనూష పూర్తి సహకారం ఉందని నరేశ్ పేర్కొన్నారు. ఈ క్రమంలోనే నరేశ్‌కు తెలంగాణ ఆవిర్భావం సందర్భంగా జూన్ 2న అప్పటి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, అప్పటి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చేతుల మీదుగా ‘ఉత్తమ పంచాయతీ సెక్రెటరీ’గా అవార్డు అందుకున్నారు.

### అర్హులకు ఫలాలు అందించడమే లక్ష్యంగా..

అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పంచాయతీ సెక్రెటరీ నరేశ్ విధులు నిర్వహిస్తున్నారు. సర్కారీ సంక్షేమ స్కీముల అమలులో, మొక్కల పెంపకం, హరితహారం మొక్కల పెంపకం, ఉపాధి హామీ పథకంలో పనుల కల్పన వంటి విషయాలపై ప్రత్యేక దృష్టి సారించి ముందుకు సాగుతున్నారు. ఉద్యోగ సంఘ విధుల్లో భాగంగా 75 ఏండ్ల చరిత్ర కరిగిన టీఎన్జీవోస్ యూనియన్‌లో,.. పంచాయతీ కార్యదర్శుల ఫోరం హనుమకొండ జిల్లా కార్యదర్శిగా పని చేస్తున్నారు.

### మూలాలు మరువని నైజం నరేశ్ సొంతం

మూలాలు మరువని నైజం సెక్రెటరీ ఇంజపెల్లి నరేశ్ సొంతమని చెప్పొచ్చు. మారుమూల, నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తాను సామాజిక సేవా కార్యక్రమాలలోనూ తన వంతుగా ముందు వరుసలో నిలుస్తుండటం విశేషం. నరేశ్ పుట్టిన రోజు జూన్ 10, 1992. కాగా, ఏటా జూన్ 10వ తేదీన అనాథాశ్రమంలో అనాథలకు ఫ్రూట్స్, బట్టల పంపిణీతో పాటు సేవా కార్యక్రమాల నిర్వహణలో ముందు నిలుస్తున్నారు. సమాజంలో నిరుపేదలకు చేయూతను అందించేందుకు (పే బ్యాక్ టు సొసైటీ) తన వంతు పాత్రను నిర్వర్తిస్తున్నారు. తన తల్లిదండ్రులతో పాటు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తితో నరేశ్.. విధి నిర్వహణలో, సాయం చేయడంలో, సేవా కార్యక్రమాల్లో తన వంతు పాత్రను సమర్థవంతంగా నిర్వహించడానికి వెనకడుగు వేయడం లేదు. తనకు ఆర్థిక సాయం చేసిన ఇనుగుర్తి వెంకన్న (వెంకట్రాంరెడ్డి), తోటి మిత్రుడు అచ్చ కమలాకర్‌ల పేర్లను నరేశ్ గుర్తుపెట్టుకున్నారు.

### యూనియన్‌లో ఉండటం అదృష్టంగా భావిస్తున్నా..

75 సంవత్సరాల చరిత్ర కలిగిన టీఎన్జీవోస్ యూనియన్‌లో పని చేయడం సంతోషంగా భావిస్తున్నని సెక్రెటరీ నరేశ్ వెల్లడించారు. టీఎన్జీవో యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ నాయకత్వంలో వర్క్ చేయడం సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు.




## రూ.50 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులు చారిత్రకమైంది

- బడ్జెట్‌పై అవగాహన లేని కాంగ్రెస్ పాలకులు రాష్ట్రాన్ని పాలించడం సిగ్గుచేటు
- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

**వేద న్యూస్, వరంగల్ :**



కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ స్థితిగతినే మారుస్తుందని, బడ్జెట్ కేటాయింపులన్నీ వికసిత్ భారత్ లక్ష్యంగానే జరిగాయని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ అన్నారు. కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ చారిత్రక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని బడ్జెట్ కేటాయింపులపై హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బుధవారం వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ జంక్షన్ లో ప్రధాని మోదీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గంట రవికూమర్ మాట్లాడుతూ బడ్జెట్లో అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా కేటాయింపులు జరిగాయన్నారు. ప్రధానంగా రక్షణ, విద్య, వైద్యం, వ్యవసాయం, స్కిల్ డెవలప్మెంట్ లకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, అందుకు తగిన విధంగా బడ్జెట్లో భారీగా నిధులు కేటాయించారన్నారు. రూ.50 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులు చారిత్రకమైందని, బడ్జెట్ కేటాయింపులన్నీ అన్ని వర్గాలకు, ముఖ్యంగా పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉందన్నారు. ఉచితాల పేరుతో ప్రజలను మాయ చేసే వాళ్లకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు మింగుడు పడడం లేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు ప్రతిపక్షాలకు, కొన్ని వర్గాలకు భయం కలిగించిందని, అమెరికా డీప్ స్టేట్, చైనా,పాకిస్తాన్, కమ్యూనిస్టులు,మావోయిస్టుల , అర్బన్ నక్సల్స్, నేరగాళ్లు, మాఫీయా లకు దేశం అంటే ద్వేషం నింపుకున్న ప్రతి ఒక్కరిని ఈ బడ్జెట్ భయపెట్టిందన్నారు. రూ.12 లక్షల వరకూ ఇన్కమ్ టాక్స్ లేదని తెలిసిన కోట్లాదిమంది ప్రజలు ఆనందంలో ఉంటే , ప్రతిపక్షాలు మాత్రం ఈ విషయాన్ని జీర్ణించుకోలేక దుఃఖంలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073